పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, క్యూ కాంప్లెక్స్‌లో భక్తుల రద్దీ

లలితాదేవి అలంకరణలో దుర్గామాత

లక్ష్మీనరసింహ స్వామివారి అనుబంధ ఆలయం శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామివారి శివాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. నాలుగో రోజు ఆదివారం అమ్మవారు లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అర్చనలు, పారాయణలు, గాయత్రి జపాలు, సహస్రనామార్చనలు నిర్వహించారు.

మునుగోడును మునిసిపాలిటీగా మారుస్తాం

మునుగోడు, అక్టోబరు 6: మునుగోడు మేజర్ గ్రామపంచాయతీని మునిసిపాలిటీగా ఏర్పాటు చేసి రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహం, వ్యవసాయ సబ్ మార్కెట్‌యార్డు, పోలీస్‌స్టేషన్ భవనాలతో పాటు కూరగాయలు, పశువుల సంతలను పరిశీలించారు. ప్రభుత్వం సమీకృత మార్కెట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అందులో కూరగాయలు, మాంసం దుకాణాలు సైతం సమీకృత మార్కెట్ సౌకర్యం ఒకే చోట ఉంచుతూ భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వ శాఖల కార్యాలయాల నిర్మాణాలు జరగాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవిముదిరాజ్, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, పాల్వాయి జితేందర్‌రెడ్డి, మిర్యాల వెంకన్న, సైదులు, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.


బస్సులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

'మహాలక్ష్మి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ బస్టాండుకు వెళ్లి అక్కడి సమస్యలను తెలుసుకుంటుండగా చౌటుప్పల్ నుంచి నల్లగొండకు వెళ్లే బస్సు వచ్చింది. ఆ బస్సును ఎక్కిన ఎమ్మెల్యే ప్రయాణికులతో ముచ్చటించారు. ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉందని ఆరా తీశారు. 'బస్సులో ఉచిత ప్రయాణం చేసే వాళ్లం ఆధార్ కార్డు చూపి దర్జాగా కూర్చుంటున్నాం.. డబ్బులు పెట్టి టికెట్ తీసుకున్న వాళ్లకు మాత్రం సీట్లు దొరకడం లేదని' ఓ మహిళ చెప్పిన మాటలకు బస్సులోని ప్రయాణికులందరూ ఒక్కసారిగా నవ్వారు.

జాతీయస్థాయి వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక



తిరుమలగిరి(సాగర్), అక్టోబరు 6: నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన ధరావత్ సురేష్ నాయక్ జాతీయ స్థాయి వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. జూలై 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన సౌత్‌జోన్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. జట్టు ఫైనల్‌కు చేరేందుకు ప్రతిభ కనబర్చాడు. వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్‌లోని 8వ జాతీయస్థాయి పోటీలు ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు గ్వాలియర్‌లో నిర్వహించనున్నారు. రాష్ట్ర జట్టు కోచ్ సోహెల్‌ఖాన్ పర్యవేక్షణలో ప్రాక్టీస్ చేసి పోటీలకు వెళ్లనున్నాడు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్టు

నార్కట్‌పల్లి, అక్టోబరు 6: గంజాయి విక్రయిస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ నాగరాజు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా పెదుర్తి మండలం ద్రోణం రాజునగర్‌కు చెందిన సాగి దిలీప్‌వర్మ అనే యువకుడు నార్కట్‌పల్లి శివారులోని విద్యార్థులతో పాటు మరికొందరికి గంజాయి విక్రయిస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారంతో నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతికుమార్ తన సిబ్బందితో వెళ్లి తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వర్మను అదుపులోకి తీసుకుని విచారించారు. హైదరాబాద్ నుంచి గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లలో తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించుకున్నారు. తనిఖీల్లో భాగంగా నిందితుడి నుంచి రూ.16వేల విలువైన 650 గ్రాముల గంజాయి, స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసిన ఎస్ఐ క్రాంతికుమార్, కానిస్టేబుళ్లు రాము, గిరిబాబు, తిరుమల్, శివ శంకర్, శ్రీనివాస్‌ను ఎస్పీ శరత్‌చంద్రపవార్ అభినందించారు.

గోవా రైలుకు పచ్చజెండా

సికింద్రాబాద్ నుంచి ప్రారంభించిన.. కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్/హైదరాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి గోవాకు నేరుగా రైలు సర్వీసు అందుబాటులోకి రావడం తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వాస్కో డ గామా బై వీక్లీ రైలును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నుంచి గోవాకు నేరుగా రైలు సర్వీసు లేదన్నారు. గతంలో గోవాకు వెళ్లాలంటే పలు స్టేషన్లలో రైళ్లు మారాల్సి వచ్చేదని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి నేరుగా గోవా వెళ్లే కొత్త రైలు కర్ణాటక వాసులకూ ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. చర్లపల్లి స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లనూ ఆధునీకరిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.


వాస్కో డ గామా రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మెట్రో కారిడార్ 4, 9ను మార్చాలని బీజేపీ నేతల వినతి

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశకు సంబంధించిన కారిడార్ 4, 9లో మార్పులు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. తాము ప్రతిపాదించిన రూట్‌లో ఈ కారిడార్లు ఏర్పాటు చేస్తే 35 కి.మీ. మేర దూరం తగ్గుతుందని, తద్వారా ప్రాజక్టు ఖర్చు కూడా తగ్గుతుందని చెప్పారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. "మెట్రో అధికారులు విడుదల చేసిన రూట్‌మ్యాప్ ప్రకారం కారిడార్ 4 నాగోల్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కి.మీ. ఉంటుంది. కారిడార్ 9శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40కి.మీ. ఉంటుంది. అంటే మొత్తం 76కి.మీ. మెట్రో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీని బదులు నాగోల్-ఎల్బీనగర్-మందమల్లమ్మ-బాలాపూర్ చౌరస్తా-శివాజీ చౌక్-ఆర్‌సీఐ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-మహేశ్వరం గేట్-కందుకూరు ఫోర్త్ సిటీ వరకు మెట్రో లైను ఏర్పాటు చేస్తే 41 కి.మీ.తో పూర్తి చేయవచ్చు" అని శ్రీరాములు యాదవ్ వివరించారు. ఈ రూట్‌మ్యాప్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని.. ఆయన సూచన మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మెట్రో ఎండీకి అందజేస్తామని శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. కాగా, బంజారాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ సీతారాంనాయక్ డిమాండ్ చేశారు.

తెలంగాణ నుంచి మరిన్ని కథలు రావాలి

- ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్
- కథ-2023 సంకలనం ఆవిష్కరణ
- కథ కాల స్థితిగతులను రికార్డు చేస్తుంది: ప్రముఖ కవి శివారెడ్డి
- అమెరికా తరువాత తెలుగులోనే కథా సంకలనాల సిరీస్: వాసిరెడ్డి


కథ-2023 సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, చిత్రంలో ప్రముఖ కవి కే శివారెడ్డి తదితరులు

ఖమ్మం సాంస్కృతికం, అక్టోబరు 6: తెలంగాణ ప్రాంతం నుంచి మరింత విరివిగా కథా సాహిత్యం రావాల్సి ఉందని 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ ఆకాంక్షించారు. వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్ సంపాదకత్వంలో వెలువడిన కథ-2023 సంకలనాన్ని ఆయన ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ప్రముఖ కవి కె.శివారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కవి, విద్యావేత్త రవి మారుత్ అధ్యక్షతన జరిగిన సభలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుంచి మంచి కథకులు, కథలు వస్తున్నా ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆ సంఖ్య కొంత తక్కువగానే ఉందన్నారు. సంకలనాల ప్రచురణకర్తలు ప్రాంతాల సమతుల్యాన్ని పాటిస్తే మంచిదన్నారు. సమాజంలో వస్తున్న అనేక మార్పులను కథకులు తమ వస్తువులుగా ఎంచుకుంటుండటంతో కథ భవిష్యత్ తరాలకు చరిత్ర అవుతుందన్నారు. కథా సంకలనాల్లో ప్రాంతీయ సమతుల్యం లేకపోతే ఈ ప్రాంతంలో మంచి కథకులు, కథలు లేవన్న అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. 1910ల్లోనే తెలంగాణ ప్రాంతం నుంచి కథలు వచ్చాయని, 1917 వరకు విస్తృతి పెరిగి వందల కథలు వచ్చాయన్నారు. కథా సంకలనం సిరీస్‌ను గత 34 ఏళ్లుగా నిరాటంకంగా నిర్వహిస్తుండటం సాధారణ విషయం కాదన్నారు. కథ కాల స్థితి గతులను రికార్డు చేస్తుందని కే శివారెడ్డి అన్నారు. ప్రపంచంలో ఏ మార్పులు సంభవిస్తున్నాయో కథకులు తమ కథల్లో రికార్డు చేస్తున్నారని చెప్పారు. వాసిరెడ్డి నవీన్ మాట్లాడుతూ 'షార్ట్ స్టోరీస్' పేరుతో అమెరికాలో 1915లో మొదలైన సిరీస్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. అమెరికా తరువాత తెలుగులోనే కథా సంకలనాల సిరీస్ వస్తోందన్నారు. పాపినేని శివశంకర్ మాట్లాడుతూ కథల ఎంపికలో తాము ప్రాంత, వర్గ, కుల భేదాలు చూడబోమన్నారు. ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఈ కథలను ప్రముఖ విశ్లేషకురాలు పీ జ్యోతి పరిచయం చేశారు.

పిడుగుపాటుకు ఇద్దరి మృతి

హనుమకొండ జిల్లాలోని ఓ పత్తి చేనులో దుర్ఘటన .. ఇంటర్ విద్యార్థిని, యువ రైతు మరణం

ఐనవోలు/నెల్లికుదురు/హైదరాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం మధ్యాహ్నం వర్షం కురువగా.. పిడుగుపాటు వల్ల హనుమకొండ జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థిని సహా ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు గాయపడ్డారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం వెంకటాపురానికి చెందిన కుకట్ల రాజుయాదవ్ (25) దౌతుబాజి శ్రావణి(17), కుకట్ల కోమల(రాజు యాదవ్ తల్లి) సహా ఏడుగురు కలిసి గ్రామ శివారులోని పత్తి చేనులో పత్తి ఏరుతున్నారు. అయితే, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భారీ వర్షం పడడంతో అందరూ సమీపంలోని ఓ రేకుల షెడ్డు కిందకి వెళ్లారు. పది నిమిషాల వ్యవధిలో ఆ షెడ్డుపై పిడుగుపడగా అంతా స్పృహ కోల్పోయారు. కాసేపటికి తేరుకున్న కొందరు ఇతరులను లేపేందుకు ప్రయత్నించగా రాజుయాదవ్, శ్రావణి ప్రాణాలు కోల్పోయారు. రాజుయాదవ్ తల్లి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. శ్రావణి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతుంది. యువ రైతు అయిన రాజు అవివాహితుడు. ఇక, మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నర్సింహులగూడెంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే క్యాంపు కార్యాలయంలో ఇంజనీర్‌గా పని చేస్తున్న ఆర్.సింగారం సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా పిడుగుపాటుకు గురై తీవ్రంగా గాయపడ్డాడు. సింగారం స్వస్థలం తమిళనాడులోని వెల్లూరు.. మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సింగారం పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది.


రాజుయాదవ్


శ్రావణి (ఫైల్)

నేడు, రేపు వర్షాలు..

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా మోస్తారు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, జనగాం, హనుమకొండ, ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, జనగాం, వరంగల్, యాదాద్రి జిల్లాలకు సోమవారం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా, ఆదివారం జనగామలో 3 సెంటీమీటర్ల వర్షపాతం కురవగా, భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెంలో అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

కోతకు గురై నెల..ప్రయాణించేదెలా?

» ప్రమాదకరంగా ప్రయాణం
» ఆందోళనలో ప్రయాణికులు



నామవరం నుంచి గుంజలూరుకు వెళ్లే రోడ్డులో వంతెన సమీపంలో కోతకు గురైన రోడ్డు



మోతె మండలంలోని నామవరం నుంచి గుంజలూరుకు వెళ్లే రోడ్డులో ఏడాది క్రితం వంతెన నిర్మించారు. నెల రోజుల క్రితం కురిసిన వర్షాలకు పెద్ద చెరువు అలుగు నుంచి వరద వంతెనపై నుంచి పొంగుతూ పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోకి చేరింది. వరద ఉధృతి కారణంగా వంతెనకు ఆనుకుని ఉన్న మట్టిరోడ్డు ఇరువైపులా కోతకు గురైంది. రెండు వాహనాలు ఎదురైనప్పుడు ఈ కోతకు గురైన ప్రాంతంలో రోడ్డు కూలుతున్నందున వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదే రోడ్డులో గ్యాస్ కంపనీ సమీపంలో ఉన్న కల్వర్టు నెల రోజుల క్రితం ధ్వంసమైంది. కల్వర్టుకు రెండు వైపులా కంకర తేలి గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతుల్లో నీరు చేరినందున వాహనదారులు అవస్థలుపడుతున్నారు. మరో వైపు రోడ్డు ఎగుడు, దిగుడుగా ఉన్నందున వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గుంజలూరు నుంచి నామవరం రోడ్డులో పశువుల ఆసుపత్రి సమీపంలో రోడ్డు కింద వేసిన సిమెంట్ గూనలు ధ్వంసమయ్యాయి. దీంతో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నందున బురదలో కార్లు ఇరుక్కుంటున్నాయి. ఈ ప్రాంతంలో వాహనదారులు ముందుకు వెళ్లలేక, వెనక్కిరాలేక ఇబ్బంది పడుతున్నారు. దసరా పండుగ సందర్భంగా కోదాడ, హైదరాబాద్ నుంచి గుంజలూరు, నామవరం గ్రామాల నుంచి పలు గ్రామాలకు వాహనదారులు కార్లు, బైక్‌లపై వస్తున్నారు. వాహనదారులు ఈ రోడ్డు వెంబడి ఉన్న ఈ గోతులను గమనించక ప్రమాదాలు బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఈ రోడ్లకు మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

> నెల రోజుల క్రితం వరుసగా కురిసిన వర్షాలకు మండలంలో పలు రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు ప్రాంతాల్లో రోడ్లు కోతకు గురయ్యాయి. దీంతో ప్రమాదం పొంచి ఉండటంతో వాహనదాలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతు చేయించాలని వారు కోరుతున్నారు.
> - మోతె



గుంజలూరు నుంచి నామవరం రోడ్డులో గ్యాస్ కంపెనీ సమీపంలో కంకర తేలి ఏర్పడిన గోతులు

ఇబ్బందులు పడుతున్నాం



మండలంలో పలు ప్రాంతాల్లో రోడ్లు కోతకు గురయ్యాయి. ఎదురుగా వాహనం వచ్చినప్పుడు తప్పించే క్రమంలో కోతకు గురైన రోడ్డు కూలుతున్నందున వాహనాలు ఒక్కసారిగా కిందకు పడుతున్నాయి. నామవరం నుంచి గుంజలూరుకు వెళ్ళే రోడ్డులో ఉన్న వాగుకు పెద్ద చెరువు అలుగు వరద రావడంతో వంతెన పక్క ఉన్న తారు రోడ్డు కోతకు గురైంది. ఇదే ప్రాంతంలో గ్యాస్ కంపనీ సమీపంలో రోడ్డు ధ్వంసమై కంకర తేలినందున రాకపోకలు సాగించడానికి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రోడ్లకు మరమ్మతు చేయించాలి.

- కొమ్ము నాగరాజు, రైతు, నామవరం

రోడ్లకు మరమ్మతులు చేయిస్తాం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో పలు రోడ్లు ధ్వంసమై కంకర తేలడంతో గోతులు ఏర్పడ్డాయి. ఈరోడ్లకు వెంటనే మరమ్మతు చేసేందుకు ఆయా గ్రామాల కార్యదర్శులతో మాట్లాడతాం.కోతకు గురైన రోడ్ల ప్రాంతంలో, గోతులు పడిన ప్రాంతంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించాలని గ్రామకార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చాం. నామవరం నుంచి గుంజలూరుకు వెళ్లే రోడ్డు వెంబడి ఏర్పడిన గోతులను పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

- ఆంజనేయులు, ఎంపీడీవో, మోతె

పుష్పలత మృతి బాధాకరం: ఎమ్మెల్యే

సూర్యాపేట అర్బన్, అక్టోబరు 6: బీఆర్ఎస్ యువజన నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ సోదరి సోమగాని పుష్పలత మృతి బాధాకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు.అనారోగ్యంతో పుష్పలత ఆదివారం మృతి చెందింది. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, మారిపెద్దిశ్రీనివాస్ గౌడ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జీడి భిక్షం, తాహెర్‌పాషాఉన్నారు.

కృష్ణమూర్తి మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

సూర్యాపేట రూరల్: సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉయ్యాల కృష్ణమూర్తి ఆదివారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ జీడీ భిక్షం, సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, ఉయ్యాల రవి, బుడిగె నవీన్, జానయ్య, సత్యమూర్తి తదితరులు ఉన్నారు.

రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు తగవు

పాలకవీడు, అక్టోబరు 6: రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు బాధాకరమని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్ విమర్శించారు. ఆదివారం మండలంలోని గుడుగుంట్లపాలెంలో నిర్వహించిన సీపీఎం ముఖ్యనాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారుఈ సమావేశంలో దొంగల వెంకటయ్య, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు బాలసైదా మృతి

పాలకవీడు, అక్టోబరు 6: మండలంలోని జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మార్కెట్ డైరెక్టర్ షేక్ బాల సైదా(64) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సైదా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జడ్పీటీసీ బుజ్జి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సైదా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తాం

గరిడేపల్లి, అక్టోబరు 6: పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1988-89 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు పి.రామ్మూర్తి, పి.చంద్రారెడ్డి, ఎన్.వెంకటరెడ్డి, ఆర్.వెంకటలక్ష్మి, అమృతారెడ్డి. ఎస్.శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు ఆర్.జగ్గారెడ్డి, ఎస్.విజయమారుతి, సీహెచ్ వీరయ్య పాల్గొన్నారు.

మద్దిరాల: మండలంలోని గోరెంట్ల గ్రామ జడ్పీ హైస్కూల్‌లో 1997-2001సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో గురువులు రంగారెడ్డి, లక్ష్మణచారి, ఉస్మాన్, లలిత, పూర్వ విద్యార్థులు జలగం మహేష్, కంచం నాగయ్య, దూదిగామ శ్రీను, రాజబోయిన రాకేష్, వగలగాని మల్లేష్, నల్లమాస సతీష్, తాళ్లపల్లి కిరణ్, శోభ, సుధారాణి, స్వరూప, పవిత్ర, మంజుల పాల్గొన్నారు

పెన్‌పహాడ్: మండలంలోని అనంతారం జడ్పీ హైస్కూల్‌కు చెందిన 1993-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఎనిమిది మంది గురువులను సన్మానించారు. కార్యక్రమంలో దంతాల వాణి, దంతాల వెంకటేశ్వర్లు, కోటి, రమేష్, సుధీర్, జనార్దన్, కోటమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

కష్టపడితేనే గుర్తింపు



చందుపట్ల గ్రామంలో సభ్యత్వ నమోదులో పాల్గొన్న అనురాధ

మద్దిరాల, అక్టోబరు 6: కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడితేనే గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ అన్నారు. ఆదివారం మద్దిరాల మండలంలోని చందుపట్ల గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలూ కష్టపడుతున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ. కార్యక్రమంలో తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, వనజ, సత్తమ్మ, రాజ్యలక్ష్మి, పచ్చిపాల వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టి.సుధాకర్‌రెడ్డి, కొమ్ము వెంకన్న, కొమ్ము అంజయ్య పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను సాధించాలి

గరిడేపల్లి, అక్టోబరు 6: అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐ జాతీయ సభ్యుడు పల్లా వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం కల్మలచెర్వులో జరిగిన సీపీఐ నాయకుడు దాసరి రామకృష్ణ సంతాప సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీపీఐది ప్రత్యేక స్థానమని, నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ పోరాటాల్లో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల గన్నా చంద్రశేఖర్, పోకల వెంకటేశ్వర్లు, అప్పయ్య, గుండు వెంకటేశ్వర్లు, నాగయ్య, సింహాద్రి, శ్రీనివాసరెడ్డి, రాంరెడ్డి, పున్నయ్య, పాపిరెడ్డి, కోటమ్మ, శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు.

సామాన్యులకు భారంగా మారిన ఇసుక

ఆత్మకూర్(ఎస్), అక్టోబరు 6: మండలంలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో 200ట్రాక్టర్ ట్రిప్పులకుపైగా ఇసుకను డంపు చేశారు. ముక్కుడుదేవులపల్లి ఏపూరు, రామన్న గూడెం, మక్తాకొత్తగూడెం గ్రామంలో ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది. తనిఖీల్లో పట్టుబడిన ఇసుకను రామన్నగూడెంలో రెవెన్యూ అధి కారులు నాలుగు రోజుల పాటు వేలం వేయగా ప్రభుత్వానికి రూ.3లక్షల ఆదాయం లభించింది. వేలం పాట పాడిన వారు ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ముక్కుడు దేవులపల్లి గ్రామ శివారులో ఓప్రజాప్రతినిధి సుమారు 200ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను ఏటి నుంచి తెచ్చి గుండ్లసింగారం గ్రామానికి చెందిన చెందిన రైతుల వ్యవసాయ భూముల్లో డంపు చేశాడు. ఒక ట్రక్కు ఇసుకను రూ.5వేల నుంచి రూ.6వేల వరకు విక్రయిస్తున్నందున సామాన్యుడికి భారంగా మారుతోంది. ఇసుక టెండర్లు, ఆన్‌లైన్ బుకింగ్ అంటూ ప్రభుత్వం జాప్యం చేస్తున్నందున మండలంలో ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది.

ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి



కాసరబాద గ్రామంలో పూజల్లో పాల్గొన్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్: ప్రతిఒక్కరూ భక్తిభవాన్ని అలవర్చుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండ లంలోని కాసరబాద గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్వోత్తమ్‌రెడ్డి పాల్గొన్నారు.

● నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెన్‌పహాడ్ మండలంలో దుర్గాదేవి విగ్రహాలకు నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీకనకదుర్గాదేవి మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో టీటీడీ మాజీ మెంబర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి అన్నెం శౌరిరెడ్డి, నారపరాజు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్‌లోని శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో కుంకుమ పూజలు, అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో సంకీర్తనలు నిర్వహించారు. కార్యక్రమంలో బాచిమంచి కొండయ్య, అర్చకులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలోని పాత గ్రామంలో దుర్గాదేవి మండపంలో నిర్వహించిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కొమ్మినేని సతీష్‌కుమార్, శ్రీధర్, నరోత్తంరెడ్డి, కందుకూరి బాబు, దయాయాదవ్ పాల్గొన్నారు.



చిలుకూరు: నారాయణపురంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముత్తినేని సైదేశ్వరరావు



తిరుమలగిరిలో దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తుంగతుర్తి: మండల కేంద్రంలోని పాతబడి బజారులో కనకదుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● కోదాడలోని పట్టణంలోని 19వ వార్డులో భవానినగర్ గణేష్ దేవాలయంలోని మండపంలో అమ్మవారికి పూజలు చేశారు.

● జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి, బొల్లంపల్లి, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం గ్రామాల్లో అమ్మవారికి పూజలు చేశారు.

'టోల్' అదనపు వసూళ్లపై నిరసన



కోదాడ-ఖమ్మం రహదారిలో ఏర్పాటు చేసిన టోల్ గేట్

కోదాడ రూరల్, అక్టోబరు 6: కోదాడ నుంచి ఖమ్మం వెళ్లేందుకు ఆర్టీసీ అధికారులు టోల్ ఛార్జీ పేరుతో ఒక్కో ప్రయాణికుడి టికెట్‌పై రూ.20అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ ఉదంతంపై ప్రయాణికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోదాడ నుంచి ఖమ్మం వెళ్లేందుకు గతంలో పల్లె వెలుగు బస్సుకు రూ.50, ఎక్స్‌ప్రెస్‌కు రూ.60 వసూలు చేసేవారు. ఇటీవల కోదాడ-ఖమ్మం రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించడంతో పాటు ఖమ్మం జిల్లా పరిధిలో పైనంపల్లి వద్ద గత నెల 26వ తేదీన టోల్‌గేట్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అధికారులు పల్లెవెలుగు బస్సుల్లో రూ.50ల టిక్కెట్‌కు అదనంగా టోల్ ఛార్జీ పేరిట రూ.20 వసూలు చేస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.60ల టిక్కెట్ టోల్ ఛార్జీ పేరిట రూ.20కలిపి రూ.80లు వసూలు చేస్తున్నారు. టోల్ ఛార్జీని కిలోమీటర్ల ఆధారంగా వసూలు చేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా టికెట్‌కు రూ. 20 వసూలు చేయడం పట్ల ప్రయాణికులుఆగ్రహం వ్యక్తం చేస్తూ కండక్టర్లతో ఘర్షణకు దిగుతున్నారు. మిర్యాలగూడ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సుల్లో మిర్యాలగూడ నుంచి ఖమ్మం వెళ్లేందుకు టోల్‌ఛార్జీ ని టిక్కెట్‌కు రూ.10మాత్రమే వసూలు చేస్తుండగా, కోదాడ డిపో అధికారులు అదనంగా వసూలు చేయడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ డీయం హర్షను వివరణ కోరగా సర్క్యులర్ ప్రకారమే టోల్ వసూలు చేస్తున్నామన్నారు. మిర్యాలగూడ బస్సు డిపో బస్సుల్లో టికెట్‌పై రూ.10మాత్రమే వసూలు చేయడంపై ఆయనను ప్రశ్నించగా, ఆ డిపో విషయం తనకు తెలియదన్నారు.

వార్డులో మౌలిక సదుపాయాలు కల్పిస్తా

సూర్యాపేట టౌన్, అక్టోబరు 6: పట్టణంలోని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుది శ్వాస వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని అన్నారు. ఈ సమావేశంలో రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, అంజద్‌అలీ, శ్రీనివాస్, కౌన్సిలర్లుపాల్గొన్నారు.

ఇసుక లారీ సీజ్

మేళ్లచెర్వు, అక్టోబరు 6: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ నుంచి చింతలపాలెం మండల కేంద్రానికి ఇసుక లారీని అక్రమంగా తరలిస్తుండగా చింతలపాలెం మండంలంలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. కూచిపూడితండాకు చెందిన లారీ డ్రైవర్ ఉపేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఒంటరి యువతికి ఆర్థికసాయం

పెన్‌పహాడ్, అక్టోబరు 6: ఒంటరి యువతికి బంధుమిత్రులు ఆర్థికసాయం అందించారు. మండలంలోని అన్నారం బ్రిడ్జీ గ్రామానికి చెందిన ముదిగొండ నర్సయ్య రెండున్నర దశాబ్దాల క్రితం మృతిచెందాడు. భార్య సాయమ్మ వారం రోజుల క్రితం మరణించింది. దీంతో ఆ దంపతుల కుమార్తె, మానసిక దివ్యాంగురాలు మణెమ్మ ఒంటరిగా మిగిలింది. మణెమ్మకు బంధుమిత్రులు వనస్థలిపురం ఎస్ఐ బొలిశెట్టి శ్రీనివాస్, లింగయ్య, నాగయ్య, బొలిశెట్టి అప్పయ్య, శేషగిరి సైదులు, బత్తిని సుగుణమ్మ, మేకల నారాయణమ్మ, బొలిశెట్టి సైదమ్మ, మేకల అంజయ్యలు కలిసి రూ.50వేల చెక్కును ఆదివారం అందజేశారు.

వైభవంగా లక్ష్మీనృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి, అక్టోబరు 6: మట్టపల్లి క్షేత్రంలో శ్రీలక్ష్మి నృసింహుని నిత్య కల్యా ణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, అర్చకులు, పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

● హత్య చేశారని పోలీసులకు భర్త ఫిర్యాదు

నూతన్‌కల్, అక్టోబరు 6: వ్యవసాయ కూలి పనులకు వెళ్లిన మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇన్‌చార్జి ఎస్ఐ వీరన్న వివరాల ప్రకారం.. మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన గడ్డం రామనర్సమ్మ(40)రోజూటి వారి మాదిరిగానే వ్యవసాయ కూలీ పనులకు అదేగ్రామానికి చెందిన కనకం రాజు పొలానికి వెళ్లింది. మధ్యాహ్న సమయంలో భారీ వర్షం రావడంతో కూలీలు పనులను నిలిపివేసి ఇంటికి వెళ్లారు. రామనర్సమ్మ పొలంలోనే ఉంది. ఆ తర్వాత రామనర్సమ్మ మృతి చెందింది. రైతు రాజు ఆటో డ్రైవర్ గణేష్‌కు ఫోన్ చేయగా, ఆటోతో పొలం వద్దకు వచ్చి మృతదేహాన్ని సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఆమె ఇంట్లో దించి, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. రామనర్సమ్మను హత్య చేసి పిడుగుపాటుగా, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని, గతంలో తన భార్య రామనర్సమ్మపై రైతు రాజు దాడి చేశాడని, ప్రస్తుతం రాజే హత్యచేశాడని మృతురాలి భర్త వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. రామనర్సమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టానికి పోలీసులు తరలించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉంది.

ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ

మునగాల, అక్టోబరు 6: మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగలు చోరీ చేశారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల ఐదో తేదీ రాత్రి కృష్ణానగర్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీతో పాటు మరో నలుగురు రైతులు ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ అయ్యాయి. వీటి విలువ రూ.30వేలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా: యజమాని మృతి

ఆత్మకూర్(ఎస్), అక్టోబరు 6: ట్రాక్టర్ బోల్తా పడటంతో యజమాని మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బోరింగ్ తండాకు చెందిన ట్రాక్టర్ యజమాని గుగులోతు మల్సూర్(30) తన చేలో పత్తి తీసేందుకు నెమ్మికల్ నుంచి కూలీలను ఆదివారం ఉదయం తీసుకువచ్చాడు. సాయంత్రం కూలీలను నెమ్మికల్‌లో దించి, తండాకు ట్రాక్టర్‌ను నడుపుకుంటూ వెళుతుండా నెమ్మికల్ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది.. ఈప్రమాదంలో మల్సూర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయనను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మల్సూర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



సూర్యాపేట రూరల్: యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇప్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రిటైర్డు అడిషనల్ సెక్రటరీ ఉప్పు వెంకటేశ్వర్లు అన్నారు. స్వగ్రామం రామారంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా ఆయన మాతృమూర్తి స్వాతంత్ర సమరయోధురాలు ఉప్పు రంగమ్మను సన్మానించారు. కార్యక్రమంలో ఉప్పు రాములు, ఉపేందర్‌రావు, రాకేష్, ఉప్పు శ్రీనివాస్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: మండలంలోని వేపలసింగారం మిట్టగూడెంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీష ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిలీల, కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంభిరెడ్డి, కోటిరెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్ పట్టణంలోని రామాలయంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ కారింగుల విజయవెంకటేశ్వర్లు, పద్మ, సతీష్, పద్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రూ2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేసి, రైతుబంధును వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం మహాసభలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కుంకు తిరుపతయ్య, కొమగుండ్ల నగేష్, ఎడ్ల సైదులు, మీనయ్య పాల్గొన్నారు.

● మఠంపల్లిలో శ్రీ కనుకదుర్గ ఆలయంలో మహిళలువివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆట పాటల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను స్థానిక తీగల్ చెర్వులో నిమజ్జనం చేశారు.

● మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ కల్చరల్ సెంటరులో జరిగిన కార్యక్రమంలో మహాత్మాగాంధీ శాంతి సేవా రత్న అవార్డును మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన సినీ, నాటకరంగ కళా కారుడు గుంటి పిచ్చయ్య అందుకున్నారు. ఈ అవార్డును పిచ్చయ్యకు కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, ప్రముఖ సినీ నిర్మాత సత్యనారాయణ చౌదరి అందజేశారు. పిచ్చయ్యకు సదానందం, కృష్ణమూర్తి, సత్యనారాయణ అభినందనలు తెలిపారు

కోదాడ రూరల్: చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి పలువురు అండగా నిలిచారు. మండలంలోని అల్వాలపురం గ్రామానికి చెందిన తైదల కేశవులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కేశవులతో పాటు పదో తరగతి చదువుకున్న బాల్యమిత్రులు కొందరు రెండు క్వింటాల బియ్యం, ఐదు కిలోల నూనె డబ్బాను సేకరించి ఆయన కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో శ్రీనునాయక్, రామకృష్ణ, శ్రీరామ్, రాజగోపాల్, నాగేశ్వరరావు, ఇందిర, సాబేర, నసీమా, కాసిం, సంధ్యారాణి, మస్తాన్, అమీదా, బేగంపాల్గొన్నారు.

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రజిత ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు వివిధ పరీక్షలు చేసి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజనీకుమారి, రఘు, జాగృతి, రేష్మ, కోమటి సోమయ్య, కుంభం సత్తయ్య, సోమయ్య, బింగి కృష్ణమూర్తి, సత్యనారాయణ, చింత నర్సయ్య, నరహరి, నరేష్, మధు, ఉపేందర్, విజయ్, లింగయ్య పాల్గొన్నారు.

● జాజిరెడ్డిగూడెం మండలం ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ సంఘం మండల అధ్యక్షుడిగా బోయపల్లి వీరసోములును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నల్ల రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పాలబిందెల జాని, కోశాధికారిగా కంభంపాటి నరేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సుధాకర్, శ్రీను, లింగరాజు, దిలీప్‌రెడ్డి, జనార్దన్, లింగయ్య, కృష్ణ, నర్సింహస్వామి, హుస్సేన్ పాల్గొన్నారు.

మద్దిరాల: సీపీఎంను గ్రామగ్రామన బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కందాళ శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా పోరాటలను ఉధృతం చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామశాఖ కార్యదర్శిగా అలకుంట్ల ఎల్లయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, సోమయ్య, వెంకటయ్య, సోంబాబు, శ్రీను పాల్గొన్నారు.

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలో అఖండ జ్యోతిస్వరూప సూర్యనారాయణ క్షేత్రానికి ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దుర్గమాత మాలలు ధరించిన స్వాములు క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. 12గంటల పాటు మహా సౌరయాగం, ధ్యానం నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన స్వామి, గణేష్, వికాస్‌పాండే, అనుదీప్‌పాండే పాల్గొన్నారు.

● కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి గ్రామంలో నిర్వహించిన మహాసభలో ఆయన మాట్లాడారు సమావేశంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, నాయకులు చెరుకు యాకలక్ష్మి, సిగ వెంకన్న, వజ్జె సైదులు, అబ్బులు, కొమ్ము విజయ్, వెంకన్న, వెంకటేష్, సురేష్, రాము, నర్సయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి రూరల్: ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలల మొదటి జాబితాలో తిరుమలగిరి మండలం ఉండటంపై కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మీలాల్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని గుండెపురి గ్రామంలో మాట్లాడారు. నియోజవర్గాన్ని విద్యారంగంలో ఎమ్మెల్యే మందుల సామేలు అభివృద్ధి చేయడం మంచి పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుర్ర శ్రీను, వేణురావు, శేఖర్, సోమయ్య, రామోజీ, ప్రేమ్‌కుమార్, గజ్జి లింగయ్య, ముక్కెర మహేష్, అరవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన్‌కల్: దళితుడనే ఎమ్మెల్యే మందుల సామేలుపై కొంతమంది నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఇరుగు కిరణ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేపై ఓర్వలేక కొంతమంది కావాలని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మల్లేష్, నాగరాజు, వెంకటేష్, ప్రశాంత్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.